క్లుప్తంగా

థియేటర్‌ను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



థియేటర్‌ను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమార్

టెక్కలి: సినిమా థియేటర్లలో కచ్చితంగా నిబంధనలు పాటించాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమార్ స్పష్టం చేశారు. లైసెన్స్ రెన్యువల్ ప్రక్రియలో భాగంగా టెక్కలిలోని సుదర్శన్ థియేటర్‌ను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రేక్షకులకు అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. ప్రేక్షకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా థియేటర్లను నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. సబ్‌కలెక్టర్ వెంట డీటీ నళిని ఉన్నారు.

ఉద్యానశాఖ కలెక్షన్ సెంటర్ పరిశీలన



ముత్యాలపేటలో కలెక్షన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కవిటి: ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా 75 శాతం రాయితీపై రైతులకు అందజేస్తున్న సమీకృత సేకరణ కేంద్రాలను (కలెక్షన్ సెంటర్లు) రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆర్‌వీవీ ప్రసాద్ అన్నారు. మండలంలోని వివిధ ప్రాంతాల్లో నిర్మాణం పూర్తయిన కలెక్షన్ సెంటర్లను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. రూ.15 లక్షల విలువగల ఈ యూనిట్ల నిర్మాణంలో రూ.11.25 లక్షలు రైతు సంఘాలకు రాయితీ కల్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో కవిటి ఉద్యానశాఖ అధికారిణి పోలాకి మాధవీలత ఉన్నారు.

గ్రామ కంఠాలకు సర్వ హక్కులు

వజ్రపుకొత్తూరు: గ్రామ కంఠాలకు కూడా ఇక నుంచి సర్వ హక్కులు వర్తిస్తాయని ప్రభుత్వ ప్రకటించింది. ఈ మేరకు గ్రామాల్లో ప్రజలకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పాతటెక్కలిలో గురువారం డీఎల్‌పీవో ఐ.వి.రమణ ఆధ్వర్యంలో స్వామిత్వ అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంలో భాగంగా రికార్డ్స్‌పై రైట్స్ గ్రామ సభను స్థానిక సచివాలయంలో సర్పంచ్ తుంగాన సుశీల అధ్యక్షన నిర్వహించారు. గ్రామ కంఠంలోని ఉన్న ప్రతి ఇంటికి ఇక నుంచి సర్వ హక్కులు సమకూరేలా పత్రాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జల్లు శశి భూషణరావు, పంచాయతీ కార్యదర్శి ఢిల్లేశ్వరరావు, వీఆర్వో గాలి రవి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కరువు ప్రాంతంగా ప్రకటించాలి

పలాస: పలాస రెవెన్యూ డివిజన్‌ను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఏఐకేఎంఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం వివిధ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి రైతు కుటుంబానికి ఈ క్రాప్ నమోదు చేసి నష్టనివారణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు అప్పయ్య, పాపయ్య, రామయ్య, సిమ్మయ్య ఉన్నారు.

ఘనంగా ఆరాధనోత్సవం

కవిటి: ఉద్దానం ప్రాంతానికి చెందిన తొలితరం హరికథా కళకారుడు స్వర్గీయ బొంతలకోటి అప్పలస్వామి భాగవతార్ హరికథా గానానికి చేసిన సేవలు అనితర సాధ్యమైనవని వక్తలు అన్నారు. ముత్యాలపేటలో అప్పలస్వామి భాగవతార్ 36వ ఆరాధనోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన కళాకారులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అప్పలస్వామి భాగవతార్ శిష్యులు హరికథా గానాన్ని చేశారు. కార్యక్రమంలో ఉగాది పురస్కార గ్రహీత బొంతలకోటి యతిరాజ్ భాగవతార్, కృష్ణారావు, ఎన్ని దేవరాజు, గొనప లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలిక అప్పగింత

మందస: బొగాబంద పంచాయతీ కుడుమాసాయి గ్రామానికి చెందిన బాలిక సవర వజ్రమ్మ ఇటీవల తప్పిపోయింది. తల్లిదండ్రులు సవర జగ్గిలి, సవర రొంబి ప్రమాదంలో మరణించడంతో బాలిక మానసికంగా బాధపడుతోంది. కుటుంబసభ్యులు వెతికినా ఫలితం లేకపోయింది. ఇచ్ఛాపురం బోర్డర్‌లో పురుషోత్తం గ్రామానికి చెందిన రెండో వార్డు కౌన్సిలర్ చాట్ల తిరుపతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశవమాస్, పప్పల గిరి, దుదిష్టి, మోహన్, మహలక్ష్మి, హేమ బాలికను గుర్తించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 12 రోజుల పాటు బాలికకు వసతి, భోజనాలకు కల్పించారు. సమాచారాన్ని బొగాబంద, కొంకడాపుట్టి పంచాయతీలకు చెందిన క్లస్టర్ ఇన్‌చార్జి నాగేశ్వర బృందావన్, వైఎస్సార్ సీపీ నాయకులు రౌతు దుర్యోధన, ఉపసర్పంచ్ సవర రాజు, అగ్గన్న శివ, సుబ్బారావులకు గురువారం రాత్రి అప్పగించారు.

అడుగులన్నీ ఇచ్ఛాపురం వైపే..

ఉత్సాహంగా సాగుతున్న బస్సు యాత్ర





బస్సులో నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



కవిటిలో ఆటోర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



సోంపేట: పలాసపురం నుంచి కదిలి వెళ్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, పార్టీ నాయకులు

కోటబొమ్మాళి: సామాజిక సాధికార బస్సు యాత్రలో పాల్గొన్న మంత్రులకు అడుగడుగునా ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. వీరికి స్వాగతం పలికేందుకు, ఇచ్ఛాపురంలో గురువారం జరిగిన సభలో పాల్గొనేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. శ్రీకాకుళం నుంచి ఇచ్ఛాపురం వెళ్తున్న బస్సు యాత్రకు కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద జాతీయ రహదారిపై అపురూప స్వాగతం లభించింది. వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో వేలాది మంది తరలి వచ్చి జై జగన్ నినాదాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీలు రోణంకి ఉమామల్లయ్య, నడుపూరు శ్రీరామమూర్తి, జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరమణారావు, పాల వసంతరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు చెంచులు, బొడ్డు అప్పన్న, బగాది దివాకర్, పి.సత్యం, చుక్కకనాథం, సర్పంచ్‌లు రాంపాత్రుని సావిత్రి, కాళ్ల సంజీవరావు, ఆర్.రంగారెడ్డి, గురువెల్లి కేశవరావు, సుంకరి జనార్దన, సనపల క్రిష్ణమూర్తి, పూజారి లక్ష్మణరావు, జెసీఎస్ కనీ్వనర్లు బమ్మిడి శ్రీనివాస్, ఆర్.శివారెడ్డి, ఎస్.నారాయణరావు ఉన్నారు.

కదిలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

నందిగాం: సామాజిక సాధికార బస్సు యాత్ర చేసేందుకు వస్తున్న వెనుకబడిన వర్గాల మంత్రులకు స్వాగతం చెప్పేందుకు మండలంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో కదిలారు. నందిగాంలోని పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరి బైక్‌లు, ఆటోలు, ట్రాక్టర్లు, కార్లలో బస్సు యాత్ర చేసేందుకు ఇచ్ఛాపురం వస్తున్న నాయకులకు స్వాగతం పలికేందుకు టెక్కలి నియోజకవర్గ ముఖ ద్వారం అయిన కోటబొమ్మాళి వద్దకు చేరుకున్నారు. జై జగన్ నినాదాలతో మంత్రులకు స్వాగతం పలికారు.

సోంపేట నుంచి..

సోంపేట: సోంపేట మండలం నుంచి సామాజిక సాధికార బస్సుయాత్రకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. మహిళలు అధికసంఖ్యలో ఉన్నారు.

కవిటి నుంచి ఆటో ర్యాలీగా..

కవిటి: ఇచ్ఛాపురంలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర సభకు కవిటి మండలం నుంచి భారీగా కార్యకర్తలు అభిమానులు తరలివెళ్లారు. యాత్రకు సిద్ధమైన ఆటో ర్యాలీని ఎమ్మెల్సీ నర్తు రామారావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో వెళ్లిన ప్రజలకు అన్ని సౌకర్యాలను కల్పించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని గ్రామాలకు చెందిన గృహసారథులకు బాధ్యతల్ని అప్పగించామన్నారు. పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, నాయకులు పి.నీలాచలం, పి.లక్ష్మణరావు, వై.నీలయ్య, వై.అశోక్ ఉన్నారు.



బస్సు యాత్రలో టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి తదితరులు



కాశీబుగ్గ: బస్సు యాత్ర రాకకోసం వేచిఉన్న మంత్రి అప్పలరాజు, పలాసకు చెందిన పార్టీ నాయకులు



కోటబొమ్మాళి: బస్సు యాత్రకు స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్న వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి తదితరులు



నందిగాంలో పార్టీ జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న పేరాడ తిలక్

ఎవరెవరు ఏమన్నారంటే..

వైఎస్సార్‌సీపీ మహిళాపక్షపాతి



వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి. సంక్షేమ పథకాలన్నీ వారి ఖాతాల్లోనే జమ చేస్తోంది. మహిళలకు రాజకీయంగా ఎన్నో పదవులను కేటాయించి సమాజంలో ఆత్మగౌరవం పెంపొందించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. మహిళకు సీఎం జగన్ అన్నలా తోడుగా ఉంటున్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలంతా సీఎంకు అండగా నిలవాలి.

–బోర పుష్ప, ఎంపీపీ, ఇచ్ఛాపురం

అణగారిన వర్గాలకు అధికారం



రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల వారికి రాజ్యాధికారం కల్పించి సమాజంలో గౌరవం కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కింది. గత టీడీపీ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసింది. ప్రస్తుతం ప్రభుత్వం బీసీలకు అనేక పదవులను కేటాయించింది.

–నర్తు నరేంద్ర, పీఏసీఎస్ అధ్యక్షుడు

వైఎస్సార్‌సీపీతోనే సాధికారత సాధ్యం



బీసీ, ఎస్సీ, ఎస్టీల సాధికారత వైఎస్సార్ సీపీతోనే సాధ్యమవుతుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా బడుగు వర్గాలకు అత్యధిక పదవులు ఇచ్చిన పార్టీగా వైఎస్సార్ కాంగ్రెస్ నిలిచింది. వారి భవిష్యత్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైనే ఆధారపడి ఉంది.

– దుక్క లోకేశ్వరరెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్

ప్రజాసంక్షేమానికి పునాది



బడుగు, బలహీన వర్గాల వారు ఎదుర్కొంటున్న పరిస్థితిని తెలుసుకుని ప్రజాసంక్షేమానికి పునాది వేసిన ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజలకు ఎంతో మేలు చేశారు.

–పిలక రాజలక్ష్మి, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్

అందరికీ కృతజ్ఞతలు: సమన్వయకర్త సాయిరాజ్



కవిటి: ఇచ్ఛాపురంలో గురువారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం అయ్యేందుకు కృషిచేసిన పార్టీ శ్రేణులు, మద్దతుదారులకు, మేధావి వర్గానికి వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చట్టసభలు, కార్పొరేషన్లు, ఇతర పదవుల్లో సమున్నత స్థానం కల్పించడం, పేదలకు సంక్షేమాన్ని అందించడంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ప్రజల్లో ఉన్న ఆదరణే సభకు హాజరైన అశేష ప్రజానీకమని సాయిరాజ్ అన్నారు.

ఎవరెవరు పాల్గొన్నారంటే..

కంచిలి: ఇచ్ఛాపురంలో గురువారం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర సభలో పలువురు నాయకులు పాల్గొన్నారు. హాజరైన వారిలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా (లల్లూ), వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, దుక్క లోకేశ్వరరెడ్డి, సాడి శ్యాం ప్రసాద్‌రెడ్డి, పేరాడ తిలక్, బల్లాడ హేమ మాలిని రెడ్డి, టిడ్కో చైర్మన్ జమ్మన ప్రసన్న కుమార్, మారీ టైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మెంటాడ స్వరూప్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు చింతాడ మంజు, ఇచ్ఛాపురం, పలాస మున్సిపల్ చైర్మన్లు పిలక రాజలక్ష్మి, బల్ల గిరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు, ఎంపీపీలు బోర పుష్ప, నిమ్మన దాస్, పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ఇప్పిలి లోలాక్షి, తడక యశోద, ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షులు నర్తే నరేంద్ర యాదవ్, గుమ్మడి రామదాసు, పార్టీ మండలాల అధ్యక్షులు కడియాల ప్రకాశ్, వజ్జ మృత్యుంజయ రావు, తడక జోగారావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు బలివాడ ప్రకాశరావు పట్నాయక్, నాయకులు ఇప్పిలి క్రిష్ణారావు, కొల్లి ఈశ్వరరావు ఉన్నారు.

సంక్షిప్తంగా..

అభివృద్ధికి కృషిచేస్తా

- పలాస ఆర్డీవో భరత్ నాయక్



కాశీబుగ్గ: అపారమైన సహజ వనరులున్న పలాస రెవెన్యూ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనవంతుగా కృషిచేస్తానని నూతన ఆర్డీవో ఎస్. భరత్‌నాయక్ అన్నారు. గురువారం బాధ్యతలు చేపట్టిన ఆయన విలేకరులతో మాట్లాడారు. డివిజన్లో భౌగోళిక పరిస్థితులను అవగాహన చేసుకుని ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి నివేదిస్తానని చెప్పారు.

ఇచ్ఛాపురం ఓటర్లు 2,60,764 మంది

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని 299 పోలింగ్ కేంద్రాల పరిధిలో 2,60,764 మంది ఓటర్లు ఉన్నారని ఎన్నికల అధికారి ఎం.సుమబాల వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇచ్ఛాపురం అర్బన్‌లో 29,601 మంది, ఇచ్ఛాపురం రూరల్‌లో 46,202, కవిటి మండలంలో 61,711, కంచిలిలో 54,706, సోంపేటలో 68,544 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీరిలో 1,27,235 మంది పురుషులు, 1,33,513 మంది మహిళలు, 16 మంది థర్డ్ జెండర్స్ ఉన్నట్లు తెలిపారు.

కలుషితాహారం తిని ఐదు మేకలు మృతి

టెక్కలి రూరల్: మండలంలోని ఆంజనేయపురం సమీపంలో గురువారం మధ్యాహ్నం కలుషిత ఆహారం తిని ఐదు మేకలు మృతి చెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..టెక్కలి గొల్లవీధికి చెందిన కోనారి వెంకటరమణ, మరికొంత మందికి చెందిన మేకల మందను టెక్కలి నుంచి ఆంజనేయపురం వైపు తీసుకువెళ్తుండగా ఐదు మేకలు మృతిచెందాయి. పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ రఘునాథ్‌కు సమాచారం అందివ్వడంతో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. 1962 అంబులెన్స్‌లో వైద్య పరీక్షలు నిర్వహించడంతో విషపు ఆహారం తినడం వల్లే మృతిచెందినట్లు నిర్ధారించారు.

పలాస సీహెచ్‌సీకి గైనకాలజిస్టు నియామకం

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి గైనకాలజిస్టుగా డాక్టర్ అన్నెపు నాగసుశీలను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. 2020లో విధుల్లో చేరిన ఈమె మెటర్నటీ సెలవులపై ఇటీవల వెళ్లారు. తిరిగి ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వడంతో..అధికారుల ఆదేశాల మేరకు గురువారం విధుల్లో చేరారు.

జీడికి మద్దతు ధర ప్రకటించాలి

కాశీబుగ్గ: జీడికి మద్దతు ధర ప్రకటించాలని జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ కోరారు. 80 కేజీల జీడిపిక్కల బస్తాను రూ. 16 వేలకు రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాశీబుగ్గ సీఐటీయూ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీడి రైతుల సంఘం నాయకులు కుత్తుం వినోద్‌కుమార్, కె.గురయ్య, అంబటి కృష్ణమూర్తి, తిర్రి శాంతారావు ఉన్నారు.

పులి పాదముద్రల గుర్తింపు

మందస: ఆంధ్రా–ఒడిశా సరిహద్దులో తిరుగుతున్న పెద్దపులి మందస మండలంలోని గిరిజన ప్రాంతాల్లో అడవులకు చేరినట్టు అధికారులు గుర్తించారు. ఏఓబీలో ఒడిశా, ఆంధ్రా అటవీశాఖాధికారులు పెద్దపులిని గుర్తించి పట్టుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేసినా ఫలితం ఇవ్వలేదు. గొప్పిలి, ఒడిశా సరిహద్దుల మీదుగా మందస మండలానికి చేరి.. సంధిగాం, కొంకడాపుట్టి, కిల్లోయి, గంగ్రుగాం, బంసుగాం కొండలు, మెట్టలు మీదుగా కొండలోగాం ప్రాంతాలోకి చేరింది. టబాగాం ప్రాంతంలో పులి పాదముద్రలను చూసిన గిరిజనులుఅటవీశాఖాధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎ.మురళీకృష్ణనాయుడు ఆధ్వర్యంలో డిప్యూటీ రేంజ్ అధికారి ఐ.రాము ఎఫ్‌బీఓలు ఎం.పోలయ్య, బాబురావు, సురేష్, జోగారావు, భానుమూర్తి, దుర్గాదేవి గురువారం సంఘటనా స్థలానికి చేరుకుని పాదముద్రలు గుర్తించారు. గతంలో ఏనుగులు కూడా ఇదే మాదిరిగా ఒడిశా నుంచి మందస మండలంలోని గిరిజన ప్రాంతాలకు వచ్చాయి.